News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :313 | ఖమ్మం | శుక్రవారం, డిసెంబర్ 27, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ఆర్థిక సంస్కర్త అస్తమయం

## అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్



- ప్రధానిగా పదేళ్ల పాలన
- ఆయన హయాంలోనే ఆధార్, ఉపాధి హామీ, తెలంగాణ ఏర్పాటు
- అమెరికాతో అణు ఒప్పందం చేసుకొని సంచలనం రేపిన నేత
- రాష్ట్రపతి, ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేతల సంతాపం

వివరాలు 2లో..

భారత మాజీ ప్రధాన మంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం రాత్రి ఆయన తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో వెంటనే కుటుంబ సభ్యులు ఎయిమ్స్‌కు తరలించారు. రాత్రి 8.30 గంటల సమయంలో అత్యవసర వార్డులో చేరిన ఆయనను కాపాడేందుకు వైద్యులు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో 9.51 గంటల సమయంలో ఆయన మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో ఆయన ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారని, ఆసుపత్రికి వచ్చాక తీవ్రంగా ప్రయత్నించినా కాపాడలేకపోయామని ఎయిమ్స్ బులెటిన్ వెల్లడించింది. మన్మోహన్‌కు భార్య గురుశరణ్ కౌర్, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, మల్లికార్జున ఖర్గే సంతాపం తెలిపారు. అతి సాధారణ కుటుంబంలో పుట్టి కిరోసిన్ దీపాల వెలుగులో చదువుకున్న మన్మోహన్ సింగ్ దేశ అత్యున్నత స్థానానికి చేరుకున్నారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకూ ప్రధానిగా పని చేశారు. 33 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన ఆయన ఇటీవల అనారోగ్య కారణాలతో క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గత కొన్ని నెలలుగా ఆయన ఆరోగ్యం క్షీణిస్తూ వస్తోంది. 1987లో ఆయనను కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించింది.



**ఆర్థిక మంత్రిగా.. ప్రధానిగా..**

1991లో ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టాక మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రి అయ్యారు. వారిద్దరూ కలిసి దేశ ఆర్థిక రథాన్ని పరుగులు పెట్టించారు. దీంతో ఆయన పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోయింది. ఆ తర్వాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక చిదంబరంతో కలిసి ఆర్థిక రంగాన్ని ముందుకు ఉరికించారు.

## 7 రోజుల సంతాప దినాలు

- తుదిశ్వాస విడిచిన మన్మోహన్ సింగ్
- రాజకీయాలకు అతీతంగా తీవ్ర విచారం వ్యక్తం చేసిన నేతలు
- శుక్రవారం ఉదయం 11 గంటలకు కేంద్ర క్యాబినెట్ భేటీ
- పూర్తి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

మాజీ ప్రధాని మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల సంతాప దినాలను ప్రకటించింది. పూర్తి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు కేంద్ర క్యాబినెట్ సమావేశమై ఆయన మృతికి సంతాపం తెలపనుంది. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజులపాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది.



# నో బెన్ఫిట్ షోలు

## టికెట్ల రేట్ల పెంపు ఉండదు కుండబద్దలు కొట్టిన సీఎం రేవంత్



- అసెంబ్లీలో చెప్పిన మాటకే కట్టుబడి ఉన్నానని వ్యాఖ్య
- బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటామని వెల్లడి
- శాంతిభద్రతల విషయంలో రాజీ ఉండదు
- ఫ్యాన్స్ కంట్రోల్ బాధ్యత సెలబ్రిటీలదే
- సినీ ఇండస్ట్రీకి అండగా ప్రభుత్వం
- డ్రగ్స్, ఉమెన్ సేఫ్టీ క్యాంపెయిన్ చేయాలి
- సినీ పెద్దలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇఫీని హైదరాబాద్ లో నిర్వహించండి: రాఘవేందర్ రావు
- హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావాలి: నాగార్జున
- చిన్న చిన్న విషయాలు పట్టించుకోవద్దు: శ్యాంప్రసాద్ రెడ్డి
- ఎలక్షన్ రిజల్ట్ లాగే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే: మురళీ మోహన్

వివరాలు 2లో..

ఇకపై రిలీజయ్యే సినిమాలకు బెన్ఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు కూడా ఉండబోదని స్పష్టం చేశారు. తాను అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నానని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. ఇవాళ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డితో సినీ నిర్మాతలు, దర్శకులు, ముఖ్యులతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి

## లింగమనేని రమేశ్ కుమారుడి వివాహానికి సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు

- హైదరాబాదులో నేడు పలు వివాహాలకు హాజరైన సీఎం చంద్రబాబు
- కొత్త దంపతులకు శ్రీనిష్, ఐశ్వర్యలకు ఆశీస్సులు
- వివాహ వేడుకకు హాజరైన పవన్, అన్నా లెజినోవా

వివరాలు 2లో..



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ హైదరాబాదులో పలు వివాహాలకు హాజరయ్యారు. మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు... ప్రముఖ వ్యాపారవేత్త లింగమనేని రమేశ్ కుమారుడు శ్రీనిష్ పెళ్లిలోనూ సందడి చేశారు. నూతన వధూవరులు

## బాధలు వింటూ.. భరోసా కల్పిస్తూ..

పులివెందులలో వైయస్ జగన్ ప్రజాదర్బార్

ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని వినతుల స్వీకరణ

వివరాలు 2లో..



## డ్రగ్స్ పై టీజీ న్యాబ్ ఉక్కుపాదం...

### న్యూఇయర్ వేడుకలపై నిఘా




- 20 డాగ్ స్క్వాడ్ లతో తనిఖీలు
- 3 కమిషనరేట్ల పరిధిలో అలెర్ట్
- డ్రగ్స్ హాట్ స్పాట్లలో స్పెషల్ టీమ్స్
- డార్క్ వెబ్ సైట్లపై ప్రత్యేక ఫోకస్
- 800 సలైవా టెస్టింగ్ కిట్స్ రెడీ

వివరాలు 2లో..

## నూతన సంవత్సర వేడుకల వేళ మార్గదర్శకాలు జారీ చేసిన విశాఖ సీపీ

- మరి కొన్ని రోజుల్లో కొత్త సంవత్సరాది
- విశాఖలో హెూటళ్లు, క్లబ్ లు, పబ్ లకు మార్గదర్శకాలు
- డిసెంబరు 31 రాత్రి ఒంటి గంట వరకే అనుమతి

వివరాలు 2లో..



మరికొన్ని రోజుల్లో నూతన సంవత్సరం ఆగమనం చేస్తోంది. ఈ నేపథ్యంలో, విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి హెూటళ్లు, రెస్టారెంట్లు, పబ్ లు, క్లబ్ లకు మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబరు 31న హెూటళ్లు, క్లబ్ లు, పబ్ ల నిర్వహణకు రాత్రి ఒంటి గంట వరకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు.

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

- రిజర్వేషన్ల అంశం తేలేవరకు ఫలితాలు ప్రకటించకుండా చూడాలని పిటిషన్లు
- హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన పలువురు అభ్యర్థులు
- విచారించి.. పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు

వివరాలు 2లో..



# ఆర్థిక సంస్కర్త అస్తమయం

**సీడబ్ల్యూసీ సమావేశం ముగింపు**
మన్మోహన్ మరణ వార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించారు. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంకలు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.

**ఎన్నో కీలక నిర్ణయాలు..**
ప్రధానిగా మన్మోహన్ పని చేసిన కాలంలో ఎన్నో కీలక నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటు, సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం, అమెరికాతో అణు ఒప్పందం, చంద్రయాన్, మంగళ్‌యాన్, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఆధార్ కార్డుల వంటివి మన్మోహన్ హయాంలో రూపుదిద్దుకున్నవే.

**దేశం గర్వించదగిన బిడ్డల్లో మన్మోహన్ ఒకరు. భారత ఆర్థిక సంస్కరణల్లో ఆయన పాత్ర కీలకం.**
**రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము**

ప్రజల జీవితాలను మార్చేందుకు మన్మోహన్ విస్తృత చర్యలు చేపట్టారు. ఆయన జ్ఞానం, అణకువ ఎప్పటికీ ఆదర్శనీయమే. అతి సామాన్య మూలాల నుంచి వచ్చి అందరూ గౌరవించే ఆర్థిక వేత్తగా ఎదిగారు.

**ప్రధాని మోదీ**
మెంటార్‌ను, గైడ్‌ను కోల్పోయాను
**రాహుల్ గాంధీ**
మనకాలపు అత్యుత్తమ ఆర్థికవేత్త, గొప్ప నేత, సంస్కర్త, నవభారత నిర్మాత, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటు. విలువలకు, సమగ్రతకు పట్టం కట్టిన మన్మోహన్... నిర్ణయాల్లో మానవీయ విలువకు ప్రాధాన్యం ఇచ్చేవారు. చరిత్రలో ఆయన స్థానం గొప్పది. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.
**సీఎం రేవంత్‌రెడ్డి**
**మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు: ఏపీ సీఎం చంద్రబాబు**

భారత మాజీ ప్రధాని, దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. భారత మాజీ ప్రధాని, పేరెన్నికగన్న ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ ఇక లేరని తెలిసి తీవ్ర విచారానికి గురయ్యానని చంద్రబాబు తెలిపారు. మేధావి, రాజనీతిజ్ఞుడు అయిన మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతిరూపం అని అభివర్ణించారు.
1991లో ఆర్థికమంత్రిగా ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చినప్పటి నుంచి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించే వరకు దేశానికి అవిశ్రాంతంగా సేవలు అందించారని, కోట్లాది మంది ప్రజల జీవితాలను దారిద్ర్యం నుంచి బయటికి తీసుకువచ్చారని కొనియాడారు. ఆయన మృతి దేశానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి, సన్నిహితులు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలియజేసుకుంటున్నానని చంద్రబాబు వివరించారు.

# నో బెన్ఫిట్ షోలు

- మొదటి పేజి తరువాయి
వెంకట్ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో సీఎం క్లారిటీ ఇచ్చారు. సినీ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని చెబుతూనే.. ఇకపై బౌన్సర్ల విషయంలోనూ కఠినంగా ఉంటామని సీఎం తెలిపారు. సంధ్య థియేరట్ లో చోటు చేసుకున్న ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లే తమ ప్రభుత్వం ఈ వ్యవాహారాన్ని సీరియస్ గా తీసుకుందని చెప్పారు. ఇకప ఫ్యాన్స్ ను కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా, మహిళా భద్రతపై క్యాంపెయిన్ చేయాలని సూచించారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో వ్యవహరించాలని సూచించారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజాన్ని సినీ పరిశ్రమ ప్రమోట్ చేయాలన్నారు.

**ఇండస్ట్రీకి వ్యతిరేకం కాదు**
"మేం సినిమా ఇండస్ట్రీకి వ్యతిరేకం కాదు.. టాలీవుడ్ సమస్యల పరిష్కారానికి మేం ముందుంటాం.. తెలంగాణలో షూటింగ్‌లకు మరిన్ని రాయితీలు కల్పించాలన్న విజ్ఞప్తిపై కమిటీ వేస్తాం. ముందస్తు అనుమతులు, తగిన బందోబస్తు ఉంటేనే సినిమా ఈవెంట్లకు అను మతి ఉంటుంది. ఇకపై బెన్‌ఫిట్ షోలు ఉండవు.. టికెట్ రేట్ల పెంపు కూడా ఉండదు. అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నాం'

**ఇఫీని హైదరాబాద్ లో నిర్వహించండి**
**రాఘవేంద్రరావు, దర్శకుడు**
'అందరు సీఎంలు ఇండస్ట్రీని బాగా చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా బాగా చూసుకుంటుంది. దిల్ రాజును ఎఫ్డీసీ చైర్మన్ చేయడాన్ని స్వాగతిస్తున్నం. తెలంగాణలో అద్భుతమైన టూరిస్ట్ స్పాట్ లు. గతంలో చంద్రబాబు చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ హైదరాబాద్‌లో చేశారు. ఇప్పుడు కూడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరుతున్నాం

**వరల్డ్ కేపిటల్ కావాలి: నాగార్జున, సినీ హీరో**
సినీ పరిశ్రమ గ్లోబల్ స్థాయికి ఎదుగుతుంది. యూనివర్సల్ లెవెల్‌లో స్టూడియో సెటప్ ఉండాలి. హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావాలనేది మా కోరిక. ప్రభుత్వం కేపిటల్ ఇన్సెంటివ్‌లు ఇస్తేనే బాగుంటుంది.

**చిన్న విషయాలు పట్టించుకోవద్దు: శ్యాంప్రసాద్ రెడ్డి, నిర్మాత**
'నేను చిన్నప్పటి నుంచి ఇండస్ట్రీని చూస్తున్నాను. హైదరాబాద్ ను నెక్స్ట్ లెవల్ లోకి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలు పట్టించుకోకుండా ఉంటే మంచిదని నా విన్నపం.

**ఎలక్షన్ రిలీజ్ లాగే సినిమా ఫస్ట్ డే: మురళీ మోహన్**
'ఎలక్షన్ రిజల్ట్ లాగే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని బాధించింది. సినిమా రిలీజ్‌లో కాంపిటిషన్ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమా రిలీజ్ ఉండడం వల్ల ప్రమోషన్‌ను విస్తృతంగా చేస్తున్నాం.

**ఇంటర్నేషనల్ ఫిల్మ్ డిస్టినేషన్ మా డ్రీమ్: దగ్గుబాటి సురేశ్ బాబు, నిర్మాత**
హైదరాబాద్ ను ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ చేయాలనేది డ్రీమ్. ప్రభుత్వ సాయంతోనే మర్రిచెన్నారెడ్డి, అక్కినేని చొరవ వల్ల ఆ రోజుల్లో చెన్నై నుంచి ఇండస్ట్రీ హైదరాబాద్‌కి వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్‌గా ఉండాలి.
షూటింగ్ డెస్టినేషన్ కోసం సహకరిస్తం: అల్లు అరవింద్
హైదరాబాద్ ప్రపంచ షూటింగ్ డెస్టినేషన్ కావడానికి ప్రభుత్వానికి సహకరిస్తం.. ప్రభుత్వాన్ని కలిసే అవకాశం వచ్చినందుకు ధన్యవాదాలు. సంధ్యథియేటర్ లాంటి ఘటనలు పునరావృతం కావద్దని కోరుకుంటున్నం.

**భేటీకి 50 మంది ప్రముఖులు**
ముఖ్యమంత్రితో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించిన భేటీకి 50 మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. నిర్మాతల్లో అల్లు అరవింద్, సురేశ్ బాబు, కె ఎల్ నారాయణ, దామోదర్, బీవీఎస్ఎన్ ప్రసాద్, చినబాబు, దానయ్య, కిరణ్, రవి, స్రవంతి రవి కిషోర్, నాగబాబు, టీజీ విశ్వప్రసాద్, ప్రసన్న, యూవీ వంశీ, సుధాకర్ రెడ్డి, నాగవంశీ, సునీల్ – అనుపమ, గోపీ ఆచంట, సి.కల్యాణ్, రమేశ్ ప్రసాద్, భరత్ భూషణ్ ఉన్నారు. దర్శకుల్లో రాఘవేంద్రరావు, కొరటాల శివ, త్రివిక్రమ్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వంశీ పైడిపల్లి, హరీశ్ శంకర్, వీర శంకర్, బాబీ, వేణు శ్రీరామ్, వేణు యెల్డండి, విజయేంద్రప్రసాద్‌తోపాటు నటులు నాగార్జున, వెంకటేశ్, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్, కల్యాణ్ రామ్, శివ బాలాజీ, అడివి శేష్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, రామ్ పోతినేని ఈ సమాశానికి హాజరయ్యారు.

**మెగా ఫ్యామిలీ నుంచి ఇద్దరు**
మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ నుంచి ముఖ్యులెవరూ ఈ చర్చలకు రాకపోవడం గమనార్హం. చిరంజీవి గానీ, నాగేంద్రబాబు హాజరు కాలేదు. అయితే నాగబాబు కుమారుడు వరుణ్ తేజ్, చిరంజీవి మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మాత్రమే హాజరయ్యారు.

**బెనిఫిట్ షో, రేట్లు చిన్న అంశం: దిల్ రాజు**
సినిమా టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు అనేది చాలా చిన్న అంశం. హైదరాబాద్ లో ఇతర భాషల షూటింగ్ లు జరుగు తున్నాయి. ఇపుడు వరల్డ్ హాలీవుడ్ సినిమా షూటింగ్ లు జరగాలని సీఎం అన్నారు. 15 రోజుల్లో మీటింగ్ ఏర్పాటు చేసుకొని సీఎం కి రిపోర్ట్ ఇస్తాం.

# బాధలు వింటూ..భరోసా కల్పిస్తూ..

వైయస్ఆర్ జిల్లా: కూటమి ప్రభుత్వంలో తాము ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలను వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎదుట ప్రజలు ఏకరువు పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మూడో రోజు పులివెందుల పర్యటనలో భాగంగా క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. వైయస్ఆర్‌సీపీ శ్రేణులు, ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్న వైయస్ జగన్..వారికి భరోసా కల్పించారు.
పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్... కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ నేనున్నాను అంటూ భరోసాతో పాటు ధైర్యాన్ని కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విని, వారికి భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైయస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైయస్ జగన్ వద్ద వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ.. ఎవరూ అధైర్యపడొద్దని, మంచి రోజులు వస్తాయని, సమస్యలు శాశ్వతం కాదంటూ భరోసా కల్పించారు. త్వరలోనే మన ప్రభుత్వం మళ్లీ వస్తుందని, అప్పుడు అందరికీ మంచి జరుగుతుందని చెప్పారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు.
కష్టాలు ఎల్లకాలం ఉండవని, ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్న కూటమి నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు నేతలు అండగా నిలబడాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు శ్రీ వైయస్ జగన్ సూచించారు.

**ఆపన్నులకు అండగా**
వివిధ సమస్యలతో బాధపడుతున్న పలువురు వైయస్ జగన్ వద్ద వారి సమస్యలు విన్నవించుకున్నారు. వారి సమస్యలను ఆలకించిన ఆయన వారికి అన్నలా అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు. స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏమి చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సూచించారు.ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి మేలు ఒకటి కూడా జరగలేదని వచ్చిన వారంతా తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అన్ని వర్గాలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన శ్రీ వైయస్ జగన్, వారి పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలపై ప్రజల పక్షాన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని, రేపు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# డ్రగ్స్ పై టీజీ న్యాబ్ ఉక్కుపాదం...

హైదరాబాద్: న్యూఇయర్ వేడుకలపై టీజీ న్యాబ్ ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యంగా డ్రగ్స్ ను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా 20 వేల మందితో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసింది. డాగ్ స్క్వాడ్ లతో తనిఖీలకు ఏర్పాట్లు చేస్తోంది. ఐదు సంవత్సరాల కిందట నమోదైన మాదకద్రవ్యాల సరఫరా కేసులలో అరెస్టైన వారి రికార్డులను కూడా పరిశీలిస్తుంది. వీరి నుంచి డ్రగ్స్ తీసుకుని సేవించి దొరికి పోయిన వారి చిట్టా ను కూడా టీజీ న్యాబ్ జల్లెడ పడుతోంది. గతంలో డ్రగ్స్ వినియోగిస్తూ దొరికిన 20 వేల మంది సమాచారం న్యాబ్ వద్ద ఉంది.
వారిని నిరంతరం ఫాలో చేస్తోంది. వాళ్ల కదలికలపై ప్రధానంగా నిఘా పెట్టింది. కొత్త సంవత్సరం స్వాగత వేడుకల్లో హైదరాబాద్ లో ఈ మాదకద్రవ్యాలకు భారీ డిమాండ్ ఉంటుందనే కోణంలో గోవా, ఢిల్లీ, బెంగళూరు, ముంబాయి తదితర రాష్ట్రాల్లోని అక్రమ డ్రగ్స్ మాఫియా వీటి సప్లై కి అనేక రహస్య మార్గాల కోసం అన్వేషిస్తున్నారని టీజీ న్యాబ్ అధికారులు గుర్తించారు. ఈ మేరకు వారిని వెంటాడుతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో పూర్తి స్థాయిలో కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు. ట్రై కమిషనరేట్ పరిధిలోని ప్రతి పబ్, బార్ అండ్ రెస్టారెంట్స్, ఫాంహౌస్, రిసార్టులతో పాటు ప్రైవేట్ హెూటల్ రూమ్స్, గెస్ట్ హౌజ్ లలో కూడా సోదాలు చేయనున్నారు. డ్రగ్స్ హాట్ స్పాట్లలో స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేసింది. న్యూ ఇయర్ వేడుకల్లో డ్రగ్స్ కట్టడి కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు సందీప్ శాండిల్య చెప్పారు. 1,200 యూరిన్ కిట్లు సిద్ధం చేశారు.
ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్టు డౌట్ వస్తే అక్కడే వారి యూరిన్ టెస్ట్ చేసి అరెస్ట్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 800 సలైవా డ్రగ్స్ టెస్ట్ కిట్లు,
20 డాగ్స్ స్క్వాడ్ టీమ్స్ స్క్వాడ్ టీంతో నిరంతరం చెకింగ్స్ చేసేందుకు రెడీ అవుతోంది. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు ముగిసే వరకు నిరంతరం తనిఖీలు చేయనున్నట్లు టీజీ న్యాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. డార్క్ వెబ్ సైట్లపై నిఘామాదక ద్రవ్యాల సరఫరా కోసం పెడ్లర్లు ఏర్పాటు చేసుకున్న డార్క్ వెబ్ సైట్లపైనా పోలీసులు నిఘా పెట్టారు. పెడ్లర్ల కోడ్ లను ఎప్పటికప్పుడు డీకోడ్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఎక్కడైనా తేడా వస్తే వెంటనే అప్రమత్తమవుతారని సందీప్ శాండిల్య వివరించారు.

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

గ్రూప్–1 పరీక్షలపై కొంతమంది అభ్యర్థులు వేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేష న్లతో పాటు పలు అంశాలపై అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అంశం తేలేవరకు గ్రూప్ 1 పరీక్ష ఫలితాలను ప్రకటించకుండా చూడాలని అభ్యర్థులు తమ పిటిషన్‌లో కోరారు. ఈ మేరకు ఫలితాలు నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఆ పిటిషన్‌లలో కోరారు. విచారించిన న్యాయస్థానం వారి పిటిషన్లను కొట్టివేసింది.

## పుష్ప2లో ఏముంది..ఎర్రచందనం దొంగని హీరోగా చూపిండ్రు

సంధ్య థియేటర్‌తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి 5 కోట్లు ఇచ్చినా వారి ప్రాణాలు తిరిగి తెచ్చి ఇవ్వలేరని సీపీఐ నాయకులు నారాయణ అన్నారు. ఇవాళ మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ సినిమాతో అమాయక మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధాకారం ' ప్రయోజనాత్మకంగా సినిమాలు తీస్తే ప్రజలు ఆదరిస్తారు. రూ. వేల కోట్ల లాభాలు వచ్చే సినిమాలకు ప్రభుత్వాలు టికెట్‌రేట్ల పెంచేందుకు పర్మిషన్లు ఇవ్వడం ఎందుకు? పుష్ప 2 సినిమాలో అసలు ఏముంది?.. ఎర్రచందనం దొంగని హీరోగా చూపించి, దాన్ని యువతపై రుద్దుతున్నారు. అలాగే ఫీలింగ్స్ సాంగ్‌కు డాన్స్ చేయడం ఇష్టం లేకపోయినా డైరెక్టర్ చెప్పడం వల్ల చేయాల్సి వచ్చిందని హీరోయిన్ రష్మిక చెప్పారు. రష్మిక ఆవేదనను సానుకూలంగా అర్థం చేసుకోవాలి. ఇలా ఎంతోమంది
మహిళలు ఆత్మాభిమానం చంపుకుని పని చేస్తున్నారు. ప్రభుత్వాలు సందేశాత్మక చిత్రాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. టికెట్ల ధరలను పెంచడం బ్లాక్ మార్కెట్లకు ప్రోత్సాహం ఇవ్వడమే అవుతుంది. ప్రభుత్వ నిర్ణయాలు సామాన్య ప్రజలకు భారం పడకుండా ఉండాలి' అని నారాయణ అన్నారు.

## ట్రూఅప్ చార్జీల కర్త, కర్మ, క్రియ అన్నీ జగనే

ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచుతూ, అధిక బిల్లులతో ప్రజల నెత్తిన భారం మోపుతోందని వైసీపీ నిరసనలు చేపడుతుండడం తెలిసిందే. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. రాష్ట్రంలో కరెంటు ట్రూఅప్ చార్జీల కర్త, కర్మ, క్రియ అన్నీ జగనే అని ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెరుగుదలకే జగనే కారణమని స్పష్టం చేశారు. జగన్ గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. నాడు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపి... నేడు ధర్నాలు, ర్యాలీలు చేయడం సిగ్గుచేటని అచ్చెన్నాయుడు విమర్శించారు. యూనిట్ విద్యుత్ రూ.5కే వస్తున్నా జగన్ కొనలేదని, కమీషన్లకు కక్కుర్తిపడి యూనిట్ విద్యుత్ రూ.8కి కొన్నారని వివరించారు. జగన్ చేసిన పాపాలు నేడు శాపాలుగా మారాయని అన్నారు.

## లింగమనేని రమేశ్ కుమారుడి వివాహానికి సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి
ఐశ్వర్య, శ్రీనిష్ లకు ఆశీస్సులు అందజేశారు. ఈ పెళ్లికి తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి వచ్చిన చంద్రబాబు... కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, లింగమనేని రమేశ్ కుమారుడి వివాహానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సతీసమేతంగా విచ్చేశారు. పవన్, అన్నా లెజినోవా దంపతులు నూతన వధూవరులకు దీవెనలు అందజేశారు. ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కూడా ఈ పెళ్లి వేడుకలో దర్శనమిచ్చారు.

## నూతన సంవత్సర వేడుకల వేళ మార్గదర్శకాలు జారీ చేసిన విశాఖ సీపీ

- మొదటి పేజి తరువాయి
ప్రత్యేక ఈవెంట్లు నిర్వహించాలంటే ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈవెంట్ల నిర్వహణ స్థలాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈవెంట్లలో అశ్లీలత ఉండరాదని, నిర్ణీత స్థాయికి మించి శబ్దస్థాయి దాటరాదని పేర్కొన్నారు. ఈవెంట్లలో డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.
డ్రంకెన్ డ్రైవ్ చేస్తే రూ.10 వేల ఫైన్ లేదా ఆర్నెల్ల జైలు శిక్ష ఉంటాయని... డ్రైవింగ్ లైసెన్స్ ను మూడు నెలలు, లేదా అంతకంటే ఎక్కువకాలం, లేదా పర్మినెంటుగా రద్దు చేస్తారని స్పష్టం చేశారు.మహిళలకు ఇబ్బందులు ఉంటే వెంటనే షీ టీమ్ లను సంప్రదించాలని సీపీ సూచించారు.

## ముఖ్యమంత్రిని చేస్తాం.. పార్టీలోకి వచ్చేయ్ అన్నారు: సోనూసుద్



మా పార్టీలో చేరు.. నిన్ను ముఖ్యమంత్రిని చేస్తాం.. సీఎం కాకపోతే డిప్యూటీ సీఎంను చేస్తాం.. అదీ వద్దంటే చెప్పు.. మా పార్టీ తరపున రాజ్యసభకు పంపిస్తాం.. నటుడు సోనూసూద్‌కు వచ్చిన ఆఫర్లు ఇవి.. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు.
కాకపోతే ఏ రాజకీయ పార్టీ నుంచి ఆఫర్ వచ్చింది అనేది మాత్రం వెల్లడించలేదు. సీఎం, డిప్యూటీ సీఎం, ఎంపీ పదవులకు వచ్చిన ఆఫర్స్ అన్నింటినీ తిరస్కరించినట్లు సోనూసూద్ స్పష్టం చేశారు. ఈ ఆఫర్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అనే ప్రచారం సోషల్ మీడియాలో నడుస్తుంది. దీనికి కారణం లేకపోలేదు.. ఎందుకంటే.. సోనూసూద్ సోదరి మాళవిక 2022లో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు.. కాంగ్రెస్ పార్టీ తరపున పంజాబ్ రాష్ట్రం నుంచి బరిలోకి దిగారు. అయితే ఆమ్ ఆద్మీ పార్టీ (%ూూూ%) అభ్యర్థి అమన్‌దీప్ కౌర్ అరోరా చేతిలో ఓడిపోయారు.

**ఉదారత చాటుకున్న ఒకే ఒక్కడు**
కోవిడ్ –19 మహమ్మారి సమయంలో వలస కార్మికులకు సహాయం చేయడం ద్వారా సోనూ సూద్ కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నాడు. ఎక్కడ, ఎవరు కష్టకాలంలో ఉన్నా.. తానున్నానంటూ భరోసా నింపాడు. ఆక్సిజన్ సిలిండర్లు దొరక్క అవస్థలు పడుతున్న వారికి అండగా నిలిచాడు. విదేశాల్లో చిక్కుకుపోయిన వారికి తన వంతు సహాయం చేశాడు. వీటి వల్ల అతనికున్న జనాదరణను రాజకీయ పార్టీలు క్యాష్ చేసుకోవాలని చూడగా.. సోనూసూద్ వాటన్నటినీ సున్నితంగా తిరస్కరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాహాయం అందజేత అయిత పరంజ్యోతి





డిసెంబర్ 26 (సీకే న్యూస్) చేగుంట. చేగుంట మండల కేంద్రంలో గల చేగుంట గ్రామ నివాసైన ఏ ఎం సి మార్కెట్ కమిటీలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న పొట్టి సత్యనారాయణ అనారోగ్యం తో బాధపడుతూ, మరణించాడు విషయం తెలుసుకొన్న చేగుంట గ్రామ ప్రముఖ సంఘ సేవకులు మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తక్షణసాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, పొట్టి ఎంకటి, డప్పు చంద్రయ్య, పుర్ర ఆగం ,బక్క బాబు, పక్క సాయిబాబా, ఆగమయ్య,బక్క నరసింహులు, బక్క మైసయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయుల మౌన దీక్ష ర్యాలీ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26, భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయం ముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు చేపట్టిన సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం ఐటీడీఏ నుండి బస్టాండ్ సెంటర్ వరకు మౌన ప్రదర్శన నిర్వహించారు. ఐ డి డి ఏ కార్యాలయం నుంచి పాత మార్కెట్ మీదుగా అంబేద్కర్ సెంటర్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు నోటికి నల్ల వస్త్రాన్ని కట్టుకొని మౌన దీక్ష ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ మరియు కొమరం భీమ్ విగ్రహాలకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు తెలుపుతున్నారు.

## 7వ ప్రపంచ మాదిగ దినోత్సవం జయప్రదం చేయండి.

- ప్రపంచ మాదిగ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26, ఈనెల 29న కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లో ఇంటలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగాస్ ఇంటర్నేషనల్ ( ఇన్ఫామ్ ఇంటర్నేషనల్ ) ఆధ్వర్యంలో జరిగే ఏడవ ప్రపంచ మాదిగ దినోత్సవం జయప్రదం చేయాలని భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో ఏడవ ప్రపంచం మాదిగ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ... 2018 నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 29వ తేదీన ప్రపంచ మాదిగ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మాదిగల అందరిని ఏకం చేస్తూ ఒకే వేదిక మీదకు తీసుకువస్తూ మాదిగల సమగ్ర అభివృద్ధికి ఇంటలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగాస్ ఇంటర్నేషనల్ కృషి చేస్తుందని అన్నారు. ఏడవ ప్రపంచం మాదిగ దినోత్సవ సందర్భంగా మాదిగల అందరిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి ఇంటర్నేషనల్ మాదిగ ఛాంబర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ ని ఇంటలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగాస్ ఇంటర్నేషనల్ నెలకొల్పటం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఏడవ ప్రపంచ మాదిగ దినోత్సవానికి ప్రపంచంలో ఉన్న మాదిగ విద్యావంతులు, మేధావులు పాల్గొనే ప్రపంచ మాదిగ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు, మాదిగ జాగృతి సంఘం నాయకులు కోటా కిషోర్, నడిపింటి నరేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, బొక్క రాంబాబు, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు నంద్రురాజు, రాగా వెంకట్ , తెలంగాణ మాదిగ దండోరా మహిళా జిల్లా నాయకురాలు వలదాసి వెంకట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్లు

- అశ్వాపురం మండలం లో ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ వార్షికోత్సవాలు
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు
- ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం.
- త్యాగాలతోపునీతమైన చరిత్ర సిపిఐది
- సిపిఐ మండలం కార్యదర్శి అనంతనేని సురేష్




సి కె న్యూస్ పినపాక నియోజకవర్గం, డిసెంబర్ 26,అశ్వాపురం మండలం, ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ,

సిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్ పునరుద్ఘాటించారు. సిపిఐ100వ ఆవిర్భావ వార్షికోత్సవాలను అశ్వాపురం మండలంలో ఆటో సెంటర్లో, హెవీ వాటర్ ప్లాంట్ కాలనీ గేటు ఎదురుగా, కాలువ బజార్లో, మల్లెలమడుగు సెంటర్లో, మొండికుంట సెంటర్లో, అమెర్ధ కాలనీలో, వివిధ ప్రాంతాలలో ఘనంగా అరుణ పతాకాల ఆవిష్కరణలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మొకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100 ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు,,

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, వేల్పుల మల్లికార్జున్, రెడ్డి అరుణ, నెల్లిపోక సొసైటీ వైస్ చైర్మన్ కమటం సురేష్,

సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, అనంతనేని శేఖర్,మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, చెలికాని శ్రీనివాస్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, అమేర్ధ పంచాయతీ మాజీ సర్పంచ్ బండ్ల సీతమ్మ, బండ్ల తిరుమలరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి, అక్కనపల్లి నాగేంద్రబాబు, ఏఐవైఎఫ్ మండల నాయకులు, రెడ్డిబోయిన వెంకన్న, లంకెల శ్రావణ్ కుమార్, ఏఐటీయూసీ మండల నాయకులు ముద్దుశెట్టి నరసింహారావు, సిపిఐ మండల నాయకులు, తేలం వెంకటరమణ, ఇరుగు శ్రీకాంత్, కంగాల లక్ష్మయ్య, మిత్తుల జి ఆర్, శెట్టి విజయ్, సబ్కా నవీన్, సాయి, పుల్లారావు, ఇరుగు గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ శత వసంత వేడుక.



- ఎరుపెక్కిన భద్రగిరి.
- అరుణ పతాకాలు ఎగురవేసిన నాయకులు.
- శతాబ్ది గుర్తుగా రెడ్ కేక్ కటింగ్.
- భారీ మోటార్ సైకిల్ ర్యాలీ.
- క్యాడర్లో నయా జోష్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),డిసెంబర్ 26, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్స వ వేడుక గురువారం భద్రాచలంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ముందురోజే పట్టణాన్ని ఎర్రజెండాలు, తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. పట్టణ ప్రధాన కూడళ్ల వద్ద భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. గురువారం నాడు తొలిపొద్దు పొడుస్తుండగానే సూర్యని లేలేత కిరణాలు ఎర్ర జెండాలను తాకుతుండటం తో శత వసంత శోభకు మరింత వన్నె తెచ్చింది. ఎర్రజెండాలు, తోరణాలతో పట్టణ వీధులు అరుణ వర్ణమయ్యాయి. స్థానిక సిపిఐ కార్యాలయం ఆవరణం, అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన దిమ్మెల వద్ద పార్టీ జెండాలను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఎగురవేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద నూరేళ్ల త్యాగాలు, పోరాటాలకు గుర్తుగా కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలో సుమారు 100 మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సిపిఐ ఆఫీస్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాడ్, పోలీస్ స్టేన్ రోడ్, యూబి రోడ్, సూపర్ వజార్ సెంటర్, తాతగుడి సెంటర్, కాలేజీ సెంటర్ మీదుగా పాత మార్కెట్ రోడ్. ఐటిడిఏ రోడ్ మీదుగా సాగి పార్టీ కార్యాలయం వరకు చేరుకుంది. ఈ ర్యాలీలో సిపిఐ జిందాబాద్ బాద్ అంటూ పెద్ద పెట్టున చేసిన నినాదాలు మిన్నంటాయి. నూరేళ్ల ఉత్సవ ర్యాలీ పలువురుని ఆకట్టుకుంది. పార్టీ ఆవిర్భవించి వందేళ్లయ్యిందా అంటూ ప్రజలు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు కల్లూరి, రావులపల్లి మాట్లాడుతూ స్వాంతంత్ర్యానికి ముందు 1925వ సం.లో భారత కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్లో ఆవిర్భవించిందన్నారు. సిపిఐ నూరేళ్ల పార్టీగా అవతరించడం ఆనందంగా ఉందని, ఈ నూరేళ్ల కాలంలో ఎన్నోకష్టాలు, నష్టాలను చవిచూసిందని, ఎర్రని రక్తాన్ని చెందింది. ఎందరో ప్రాణ త్యాగాలను చేశారని చెప్పారు. భూమి కోసం, భుక్తి కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎర్రజెండా నిరంతరం పనిచేస్తూనే ఉంటుందన్నారు. కమ్యూనిస్టుల కు కాలం చెల్లిందన్న వారే దేశానికి ఎర్రజెండాల అవసరం ఉందంటూ బాహాటంగా ప్రకటించడం ఆ పార్టీ పోరాటాలకు ప్రతీక అని చెప్పారు. దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు కనుమరుగై పోయాయని, కానీ సిపిఐ నాటి నుండి నేటి వరకు అదే పంథాలో వంద నం. పూర్తి చేసుకుందని భావోద్వేగానికి లోనయ్యారు. దేశ స్వాతంత్ర సమరంలో పార్టీ తనదైన పాత్ర పోషించి బ్రిటీష్ బానిస సంకెళ్ల నుండి విడిపించేందుకు పోరాటాలు చేశారని, దేశం సిద్ధించిన తర్వాత కూడా హైదరాబాద్ సంస్థాన్నాన్ని భారత్లో విలీనం చేసేందుకు

నిజాం సైన్యానికి ముచ్చెమటలు పోయించి విజయం సాధించినట్లు చెప్పారు. ఈ భూమి ఉన్నంత వరకు, సూర్యుడు ఉదయించి నంత కాలం ఎర్రజెండా రెపరెపలు మరింత వన్నెను సంతరించు కుంటాన్నారు. ఈ దేశానికి, దేశంలోని ప్రజలకు ఎర్రజెండా ఒక్కటే ప్రత్యామ్నాయం అని, కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల నిరంతరం అండాగ ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రక్కదారి పట్టిస్తున్న రాజకీయ నాయకుల మెడలు వంచి సమ సమాజ స్థావనకు పునరాంకితం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ నాయుడు, మారెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, కొండబాబు, త్రిర మూర్తులు, మహేష్, సాయిలి గంగాధర్, శోభన్, రామారావు, వెంకన్న, శ్రీనివాస్, కిలిమి ఎల్లారెడ్డి, వేణు, రమేష్, కరుణ కుమారి, ఉమాదేవి, జ్యోతి, సుజాత, లక్ష్మీ, యామిని, రామలక్ష్మీ, రామచందర్, సురేష్, మైదిన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ నేటికి వందేళ్లు



సి కె న్యూస్ డిసెంబర్ 26 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:భారత దేశ గడ్డమీద దేశ స్వాతంత్రం తో పాటు శ్రమజీవులను కార్మిక, కర్షక, సంఘటిత-అసంఘటిత పేద బడుగు బలహీన వర్గాలను అక్కున చేర్చుకున్న ఎర్ర జెండా రెపరెపలకు వందేళ్లు,భారత కమ్యూనిస్టు పార్టీ

సిపిఐ శతజయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సిపిఐ పార్టీ జెండాను హనుమకొండ జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్ ,సిపిఐ నాయకులు బట్టు మల్లయ్య ,కొట్టే ప్రభాకర్, చిలుక బాబు, కొమురయ్య ,గోకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో రక్షణకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి.

డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్) జి. వేంకటేశ్వర రెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ప్లానింగ్ మరియు (ప్రాజెక్ట్) జి వేంకటేశ్వర రెడ్డి తమ అధికారిక పర్యటనలో భాగంగా గురువారం మణుగూరు ఏరియా కు విచ్చేసి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలసి పికేఓసి -2, పికేఓసి -4 మరియు మణుగూరు ఉపరితల గనులను సందర్శించి క్వారిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని, యంత్రాల ద్వారా బొగ్గు లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు.అనంతరం డైరెక్టర్ (ప్లానింగ్ మరియు (ప్రాజెక్ట్) జి వేంకటేశ్వర రెడ్డి పికేఓసి-2, పికేఓసి-4 మరియు మణుగూరు ఉపరితల గని అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ.... మణుగూరు ఏరియాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు వెంటనే రూపొందించుకోవాలి. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటిస్తూ మణుగూరు ఏరియా 2024-25 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 127.6 లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు మరియు ఓబి లక్ష్యాలను చేరుకునేందుకు రోజు వారిగా లక్ష్యాలను సాధించాలి. పని గంటలు పూర్తిగా సద్వినియోగ పర్చుకుంటూ యాంత్రిక శక్తిని సంపూర్ణంగా వినియోగించు కుంటూ బొగ్గు ఉత్పత్తి మరియు ఓబి వెలికితీత మరియు బొగ్గు సరఫరాలో ఎలాంటి ఆటంకం కలుగకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకొని లక్ష్య సాధనకు పాటుపడాలి. తద్వారా ఏరియా వార్షిక లక్ష్యాన్ని సాధించడంతో పాటు కంపెనీ 2024-25 వార్షిక లక్ష్యమైన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి తోడ్పడేలా ప్రతి ఒక్కరూ అంకిత భావంతో తమ వంతు భాద్యత నిర్వర్తించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం డి. శ్యామ్ సుందర్, పి ఓ, పి కే ఓ సి లక్ష్మీపతి గౌడ్ , పి ఓ, ఎం ఎన్ జి ఓ సి, శ్రీనివాస చారి , ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు, పీకే ఓ సి -2 మేనేజర్ సురేశ్ , పి.కె ఓసి. 4 మేనేజర్ రమణ రెడ్డి, మేనేజర్ ఎంఎన్ జిఓసి రాజేశ్వర రావు, ఇంచార్జ్ ఏరియా సెక్యూరిటీ అధికారి జి.శ్రీనివాస్ రావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రక్త పరీక్షా శిబిరం నిర్వహించిన 212 బెటాలియన్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 26,

2022 మరియు 2023లో ఎఫ్ఓబి పొత్కపల్లి మరియు డబ్బ మార్కలను 212 బెటాలియన్లు సృష్టించారు, ఇది చత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రంలోని అత్యంత సున్నితమైన నక్సల్స్ ప్రాంతంలో కొత్తగా ప్రారంభించబడిన ఎఫ్ఓబి ఆఫ్ సిఆర్పిఎఫ్ కోబ్రాను అమిత్ షా సందర్శించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మరియు సిఆర్పిఎఫ్ యొక్క కార్యాచరణ విజయాలను ఈ క్రమంలో, రాకేష్ అగర్వాల్ ఐపీఎస్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్. 17/12/2024న ఛత్తీస్‌గఢ్ సెక్టార్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన ఇచ్చిన సూచనల మేరకు సూరజ్‌పాల్ వర్మ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, రేంజ్ ఆపరేషన్స్ కొంట, ఎఫ్ఓబి పోటకపల్లిలోని అన్ని గ్రామాలు మరియు 212 బెటాలియన్ కు చెందిన దుబ్బమార్క ప్రాంతం, పాలచల్మ, అమపెంట, దుబ్బమార్క, తేటెమ్‌డగు, వేరం, వీరాపురం తదితర ప్రాంతాల చుట్టూ సుమారు 5 కిలోమీటర్లు. 22.12.2024న ఫీల్డ్ హాస్పిటల్ కిస్టారం సహకారంతో గ్రామీణ పురుషులు, మహిళలు మరియు పిల్లల రక్త నమూనాలు 22.12.2024న వారి రక్తనమూనాల ను సేకరించి వ్యాధిని గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించడంతోపాటు ఆహార పదార్థాలు, పండ్లు, మందులు తదితరాలను పంపిణీ చేశారు. రక్తంలో చక్కెర, మొత్తం కొలెస్ట్రాల్, హెచ్ డి ఎల్ ఎల్డిఎల్ , ఎస్ జి ఓ టి , ఎస్జిపిటి యూరిక్ యాసిడ్, హిమోగ్లోబిన్, న్యూట్రోఫిల్ వంటి వారి రక్తంలో లోపాలు కనుగొనబడ్డాయి. లింఫోసైట్లు, టిఎల్‌సి, ప్లేట్‌లెట్స్ కౌంట్, ఎంసివి, ఎంసిహెచ్, ఎమ్‌సిహెచ్‌సి మొదలైన వాటి గురించి వివరించి వారి ఆరోగ్యానికి సంబంధించిన వ్యాధులను నివారించేందుకు వైద్య సలహాలు కూడా అందించారు మరియు గ్రామస్తులు ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ప్రోత్సహించారు గతంలో కూడా ఎప్పటికప్పుడు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని, వాటిని నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా 241 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వినయ్ జగ్తాప్, 212 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ప్రహ్లాద్ కుమార్, 212 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రోహిత్ కుమార్, ఎఫ్ హెచ్ కిస్టారం మెడికల్ ఆఫీసర్ బి. నిఖిల్ కుమార్ మరియు పారామెడికల్ సిబ్బంది మరియు సైనికులు హాజరయ్యారు, ఈ పని చాలా అభినందనీయం మరియు దీపక్ కుమార్ శ్రీవాస్తవ కమాండెంట్ 212 బెటాలియన్ సూచనల తెలియజేశారు.



# మణుగూరులో ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం

- ఎందరో త్యాగాల, పోరాటాలకు చిహ్నమే.. ఈ ఎర్రజెండా
- వారి త్యాగాలతో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య చారి




**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 27,** సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మణుగూరు మండలం పట్టణంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. గ్రామ గ్రామాన ఎర్రజెండాలు తోరణాలు అలంకరించి సిపిఐ పతాకాలను ఎగురవేశారు మొత్తం మణుగూరు మండలం, పట్టణంలో సుమారు 50 జెండాలు ఎగురవేశారు. బొగ్గు మూట గుమస్తాల సంఘం లెనిన్ నగర్ బాపనకుంట (మణుగూరు) రామజవరం, సామాయిగూడెం, తదితర గ్రామాల్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య చారి హాజరై జెండాల ఎగరవేసి నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కమ్యూనిస్టు పార్టీ 1925 ఉత్తరప్రదేశ్ లోని ఖాన్పూర్లో ఎంఎన్ రాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిందని, నాడు దేశ స్వాతంత్రం కోసం మొదలుకొని నేడు తెలంగాణ సాయుధ పోరాటం వరకు అడుగడుగున పేద ప్రజల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం సమానత్వం కోసం నిత్యం పోరాటం కొనసాగిస్తూనే ఉందని వారన్నారు.

ఆనాడు దేశ స్వాతంత్రం కోసం సమానత్వం కోసం సిపిఐ అనేక పోరాటాల నిర్వహించిందని జైలుకు కూడా వెళ్లినటువంటి సందర్భాలు కోకోలలాన్నారు. దేశ స్వాతంత్రం అనంతరం దేశంలో అంతరాలు లేని సమాజం కావాలని అంటరానితనం నిర్మూలించాలని, దున్నేవానికే భూమి కావాలని, భూసంస్కరణలు తీసుకురావాలని అనేక ఉద్యమాలు నిర్వహించినటువంటి పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణలో రజాకారులను తుదిమిట్టించడానికి తెలంగాణ సాయుధ పోరాటం నడిపి సుమారు 4500 మంది ప్రాణత్యాగం చేశారని ,వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించి ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొన్నటువంటి పార్టీ సిపిఐ అన్నారు. అధికారం ఉన్నా ,లేకున్నా పేద ప్రజల సంక్షేమం కోసం కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా నేనని వారన్నారు. పార్టీ పుట్టి వంద సంవత్సరాల అయిన సందర్భంగా అందరూ ఇంట్లో పండగ లాగా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. పార్టీ పుట్టినరోజు సందర్భంగా వంద సంవత్సరాల శతజయంతి సందర్భంగా కేకలను కట్ చేసి అందరికీ పంచారు. ఈనెల 28వ తేదీన మణుగూరులో జరుగు పినపాక నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం కు ప్రతి ఒక్కరూ తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి స రెడ్డి పుల్లారెడ్డి,, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు ,పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, వై రాంగోపాల్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల బిక్షం గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథం, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, పాయల లక్ష్మయ్య మాజీ సర్పంచ్ బాడిస సతీష్, గౌరవ అధ్యక్షులు తోట రమేష్ జక్కుల రాజబాబు, కార్యవర్గ సభ్యులు కనితి సత్యం, వజ్రా వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగని సమ్మక్క దుబ్బాకనిర్మల, సుజాత, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాల సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, తూపుదు శీను, తోపుదు గోవిందు కన్నెబోయిన ప్రసాద్, శ్రీకాకుళం వీరమల్లు, లింగస్వామి, భీమరాజు కృష్ణ, ధండగుల బాబు, కణతాల కోటయ్య, ప్రవీణ్, సురేందర్, వీరన్న, మంద కోటి యనమల సుధాకర్ గ్రామ శాఖ కార్యదర్శిలు ముఖ్యులు మహిళలు యువకులు ఈ జెండా పండుగలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ధర్మసమాజ్ పార్టీ యువ నాయకులు ఊదరి రాజ్ కుమార్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)డిసెంబర్ 26:** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన ధర్మసమాజ్ పార్టీ యువ నాయకులు ఊదరి రాజ్ కుమార్ గురువారం గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొంత రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, ఊదరి పోశయ్య, సామిడి లింగారెడ్డి,డాకోజీ సతీష్, ఐతరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు దారి లేక ఇబ్బంది పడుతున్న అంబేద్కర్ కాలనీ ప్రజలు

అధికారులు స్పందించకపోతే జనవరిలో ఉద్యమం మొదలు పెడతాం అంటున్న నాయకులు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,** అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం లో గల అంబేద్కర్ కాలానికి చెందిన దళిత సోదరులకు, ఎవరైన మరణిస్తే దహన సంస్కరణకు స్మశాన వాటికకు తీసుకువెళ్లడానికి దారి లేక ఇబ్బందులు పడుతున్నారని సామాజిక మాధ్యమాల్లో తెలుసుకొని ఈ రోజు లిఆదివాసీ నాయుకులు తంబల్ల రవి చంద్రుగొండ లో ఉన్న బిజెపి టిడిపి పార్టీ నాయకులతో కలిసి దళిత సోదరులను కలుపుకొని స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించారు, ప్రభుత్వాలు మారుతున్న పేదల బతుకులు మారడం లేదని ఎంతోమంది అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రం ఇచ్చిన కూడా స్పందన లేకపోయిందని, ధీనిపై మంత్రులు,స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోతే కలిసొచ్చే పార్టీలతో కలిసి పార్టిలకతీతంగా జనవరిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్, కోడెం నాగేశ్వర్రావు, టిడిపి మండల మహిళా నాయకురాలు డా:విజయలక్ష్మి ,టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ ,వెంకటేశ్వరరావు (బుజ్జి),దళిత సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ,విజయ్ తదితరులు పాల్గొన్నారు

## నూరేళ్లుగా జనం గుండెల్లో సిపిఐది మహొన్నత స్థానం.



- కార్మిక, కర్షక, బలహీన వర్గాలకు ఎర్రనే అండ.
- ఆధునిక భారతదేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర.
- దోపిడీ లేని సమాజ నిర్మాణమే సిపిఐ అంతిమ లక్ష్యం.
- దేశ భవితకు కమ్యూనిజమే మార్గం.
- ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసేది ఎర్ర జెండానే.
- సిపిఐ పోరాటాలు భావితరాలకు స్ఫూర్తి కావాలి.
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- కొత్తగూడెంలో ఘనంగా సిపిఐ శతవార్షికోత్సవాలు.
- జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన..ఎరుపెక్కిన కొత్తగూడెం.
- జిల్లా వ్యాపితంగా 28 కేంద్రాల్లో ర్యాలీలు.. ప్రారంభమైన శత వర్సికోత్సావాలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,**

బ్రిటిష్ పాలకుల కబంద హస్తాల్లో మగ్గుతున్న భారత దేశానికి విముక్తి కలిగించేందుకు ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోందని, నూరేళ్ళ పార్టీగా జనం గుండెల్లో సిపిఐ మహొన్నత స్తానం సంపాదించుకుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శతవార్షికోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో గురువారం భారీ ప్రదర్శన నిర్వనించారు. కూలీలైన్ సూర్యోదయ పాఠశాల సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన ఎంజి రోడ్డు, రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా పోస్టాఫీసు సెంటరుకు చేరుకుంది. ప్రదర్శన అగ్రభాగాన రెడ్ షర్ట్ వాలంటీర్లు వంద జెండాలతో కవాతు నిర్వహించారు. నాలుగు మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తల్లో ఎర్ర జెండాలతో ప్రదర్శనలో పాల్గొనడంతో కొత్తగూడెం పట్టణం ఎరుపెక్కింది. పోస్టాఫీసు సెంటరులో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న సిపిఐని మొగ్గలోనే తుంచివేయాలని అనేక కుట్రలు పన్నినా ప్రజాబలంతో కుట్రలను ఎదురించి నాటి నుంచి నేటివరకు అజేయంగా నిలిచిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఆధునిక భారత దేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. కూడు, నీడ లేని పేదల అభ్యున్నతికి, కార్మికులు, కర్షకుల హక్కులకోసం, ప్రజాస్వామ్య రక్షణకోసం, బాలాజీనా వర్గాల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు నిర్మించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో కులపీడన మతోన్మాదం, ఆర్థిక దోపిడీ విస్తృతంగా కొనసాగుతోందని, కార్పొరేట్లకు దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతున్న తరుణంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలకు ఊపిరి పోస్తూ దోపిడి లేని సమాజ నిర్మాణంకోసం నిరంతరం సిపిఐ పోరాడుతోందన్నారు. ప్రజా పోరాటాలకు ఊపిరి పోసేది ఎర్ర జెండానేనని, నాటి స్వతంత్ర పోరాటం మొదలు, తెలంగాణ విలీనంకోసం, స్వేచ్ఛాయుత తెలంగాణ కోసం, కార్మిక, కర్షక, పేదవర్గాల సంక్షేమం కోసం జరిగిన అనేక పోరాటాల్లో సిపిఐ అగ్రభాగాన నిలిచిందన్నారు. వందేళ్లుగా సిపిఐ నిర్వహించిన ప్రజా పోరాటాలు భావితరాలకు స్ఫూర్తి అని, మరో వందేళ్లైనా సిపిఐ ప్రజలపక్షం వీడబోమన్నారు. సిపిఐ శతవసంతాలను పురస్కరించుకొని జిల్లా వ్యాపితంగా 28 కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ఉత్సావాలను ప్రారంభించడం జరిగిందని, 2025 డిసెంబర్ 25 న ఖమ్మం లో ఉత్సవాల ముగింపు సభ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, దమ్మాలపాటి శేషయ్య, ఉదయ్ భాస్కర్, భూక్యా దస్రు, గెద్దాడు నగేష్, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, మునిగడప వెంకటేశ్వర్లు, రత్నకుమారి, ధనలక్ష్మి, ఎస్ కె ఫహీమ్, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, నేరెళ్ల శ్రీనివాస్, సత్యనారాయణాచారి, దుర్గ, సత్య నారాయణాచారి, నేరెళ్ల రమేష్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మోజి గూడెం గ్రామంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు




**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 26:** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గూడెం గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు సామిడి లింగారెడ్డి, కొంతం ప్రభాకర్ రెడ్డి, బోనకుర్తి హరికృష్ణ గురువారం ఉదయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆకుల ఇంద్రసేనారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి,తాజా మాజీ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, చెన్నోజు విజయ చారి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊదరి స్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాకోజీ సతీష్, ఐతరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చర్చలు జరపాలి. :: టిపిటిఎఫ్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,** సంవత్సరాల తరబడి గిరిజన విద్యారంగ అభివృద్ధి కోసం పని చేస్తూ తమ సమస్యలపై సమ్మె చేస్తున్న గిరిజన సంక్షేమ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బుటారి రాజు ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యుడు మునిగడప రామాచారి లు ప్రభుత్వాన్ని కోరారు. ఐటీడీఏ ముందు తమ సమస్యల పరిష్కారం కోరుతూ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సిఆర్టిలు) నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడుతూ.... రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ అతి తక్కువ వేతనంతో పని చేయవలసి వస్తుందని, జీతాల చెల్లింపులు కూడా ప్రతి నెల ఒకటవ తేదీన చెల్లించబడకపోవడం, రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగా సెలవులు మహిళా సిఆర్టి లకు మెటర్నరీ సెలవులు మంజూరు చేయబడకపోవడం, చనిపోయిన సిఆర్టి ల కుటుంబాలకు ఆర్థికపరంగా కారుణ్య నియామకాల పరంగా ఎటువంటి భరోసా ఇవ్వలేకపోవడం, ఇతర డిపార్ట్మెంట్ల మాదిరిగా వీరికి పని చేస్తున్న టైం స్కేలు యొక్క మూలవేతనం చెల్లించ బడకపోవడం లాంటి సమస్యలు ఉన్నతాధికారులు చర్చలకు పిలిచి పరిష్కరించకపోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పేరుతో ప్రభుత్వం బెదిరించడం సరికాదని, రెగ్యులర్ ఉపాధ్యాయులు కూడా వీరి సమస్యలపై స్పందించి మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని వారు అన్నారు. వయసు పెరుగుతున్న కొద్దీ వీరికి కుటుంబ భారం పెరుగుతుండగా అందుకు అనుగుణ్యంగా వీరి వేతనాలు పెంచబడకపోవడం, కనీసం మూల వేతనాన్ని చెల్లించకపోవడం ప్రభుత్వానికి తగదని ఇప్పటికైనా వారితో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## రాములవారిని దర్శించుకున్న ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ ముక్తా శ్రీనివాసులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,** హైదరాబాద్ లకిడికాపూల్, రెడ్ హిల్స్ లో ఉన్నటువంటి ప్రఖ్యాత (ఎం.ఎన్.జే) మెహది నవాబ్ జంగ్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ ఆంకాలజిస్ట్, ఎందరో క్యాన్సర్ రోగుల ప్రాణ ప్రదాత డాక్టర్ ముక్తా శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో భద్రాచలం రాముల వారిని దర్శించుకున్నారు. ముందుగా రామాలయం గర్భ గుడిలో అభిషేకం, అర్చన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. గురువారం ఉదయం జరిగిన నిత్య కల్యాణంలో పాల్గొని వేద ఆశీర్వచనాలు స్వీకరించారు.అనంతరం పర్ణశాల రామలయాన్ని సందర్శించారు. వీరి వెంట వారి సతీమణి డాక్టర్ సిహెచ్ భవాని (సీనియర్ గైనాకలాజిస్ట్,ఆద్య నర్సింగ్ హోమ్, హిమాయత్ నగర్),డి. శివకుమార్, అరుణ,నాగలక్ష్మి, అనసూయ, అవినాష్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మెను విజయవంతం చేయండి....!

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్..
- వేకువ జామునే పంచాయతీ కార్మికుల జనులపాడు సమావేశం నిర్వహించిన సిఐటియు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,** గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు రేపు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్వహించనున్న టోకెన్ సమ్మెను ప్రతి గ్రామ పంచాయతీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. గురువారం వేకువజామునే 5 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులతో సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన విస్తృతస్థాయి జలపాటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి ఏజే రమేష్ మాట్లాడుతూ టి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే అప్పటి కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అని గుర్తు చేశారు. అధికారం చేపట్టాక ప్రభుత్వ పెద్దలు గత పాలకుల విధానాలనే అవలంబిస్తూ పంచాయతీ కార్మికుల పట్ల వివక్షత చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో అరెస్టులు ఉండవని ప్రకంబాలు పలికిన రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత పది ఏళ్లుగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేడు రేపు రాష్ట్రవ్యాప్తంగా టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నామని ఈ సమ్మెతో ప్రభుత్వం దిగి రాకపోతే నిర్వాదిక సమ్మె కూడా వెనకాడమని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం పెద్దలు పంచాయతీ కార్మికులతో చర్చించి ఉద్యోగ భద్రతతో పాటు జీతాల పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జండాలకు అతీతంగా కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని ఏజె రమేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి సిఐటియు నాయకులు బందారు శరత్ బాబు నేకరికంటి నాగరాజు పారేల్లి సంతోష్ కుమార్ గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కాపుల రవి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో ఘనంగా మండలపూజ మహోత్సవము.

పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,** తెలంగాణా రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్పస్వామి దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండలపూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల పూజల్లో భాగంగా గురువారం తెల్లవారుఝాము నుండే ఆలయ ప్రధాన పూజారి మాధవన్ నంబుద్రి, పూజారి బృందావనం నర్సింహమూర్తిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు, గణపతి హెూమం, నాగేంద్రస్వామి పూజ (సర్ప పూజ) వంటి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. కమిటీ ఆధ్వర్యంలో 3 వేల మందికి అన్నదానంలి: ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో 3 వేల మంది అయ్యప్ప స్వాములకు, మహిళలకు, భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

ఈ కార్యక్రమాల్లో దేవస్థానం వెల్ఫేర్ ట్రస్ట్, దేవస్థానం కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు, మేడిద సంతోష్ గౌడ్, బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, కాల్వ భాస్కర్ రావు, బండి లక్ష్మణ్, బేతంశెట్టి వెంకట్, మల్లెల నాగేంద్రం, బి ఎన్ చారీ, ఎన్ పీ చారీ, దామెర్ల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, వై వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలే లక్ష్మమ్మ దశదిన కర్మలో పాల్గొన్న.

వలిగొండ మండలం అఖిలపక్ష పార్టీలు నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 26 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్. వారి తల్లిగారు అనారోగ్యం చేత.గతవారంలో. మృతి చెందినారు. ఈరోజు గురువారం ఎల్లంకి గ్రామంలో ఏలే లక్ష్మమ్మ దశదినకర్మ. కుటుంబ సభ్యులు.నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం పరిధిలోని అఖిలపక్ష పార్టీ నాయకులు. మహమ్మద్ రావుఫ్ . బచ్చు శ్రీనివాస్. రాచకొండ కృష్ణ. మైసోలో నరసింహ. మైసొల్ల లక్ష్మీనరసు. మై సోలా మచ్చ గిరి. .పాండు. చారి. నూతి రామేశ్ రాజు. కానుకల కిష్టయ్య. పోలేపాక బిక్షపతి. గోలకొండ బాలరాజు. పలుసం రాజు. బాలగోని హనుమంతు. గోపి.ఎస్ వెంకటేశం. జిల్లా పరిధిలో.బిజెపి పార్టీ జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఏల చంద్రశేఖర్ అభిమానులు. పాల్గొని. ఏలే లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించినరు.

# పి కె ఓసి 2 ఉద్యోగుల పనితీరు స్ఫూర్తిదాయకం

● అభినందనలు తెలిపిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి



**సి కె న్యూస్ :**టెక్నాలజీ వైజ్ బెస్ట్ పెర్ఫార్మింగ్ "మైన్ గా మూడో సారి ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 కు అవార్డు లభించడం ఉద్యోగులు,అధికారుల అంకితభావ పనితీరుకు నిదర్శనం అని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి తెలియచేశారు. సింగరేణి ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, కలెక్టర్ జితిష్ వి పాటిల్, యస్. పి రోహిత్ రాజ్ చేతుల మీదుగా సింగరేణి డైరెక్టర్ లు జి వెంకటేశ్వర రెడ్డి, డి సత్యనారాయణ సమక్షంలో కొత్తగూడెం ఏరియా నందు రోలింగ్ షీల్డ్ అవార్డు ను ఓ సి 2 ప్రాజెక్ట్ ఆఫీసర్, సి యం ఓ ఏ ఐ అధ్యక్షులు లక్ష్మి పతి గౌడ్ వారి వెంట ప్రాజెక్ట్ ఇంజనీర్ వీర భద్రుడు, మేనేజర్ కె.సురేష్ కుమార్ బెస్ వర్క్ షాప్, ఇన్ చార్జి సుదర్శన్ రెడ్డి నిలిచి అవార్డు స్వీకరించడం సంతోషకరమైన అంశం అని తెలిపారు..మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ సారథ్యంలో మణుగూరు ఏరియా నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధన లో అగ్రభాగంలో నిలవడమే కాక అవార్డుల్లో కూడా ముందు వరుసలో నిలవడం సంతోషకరమైన అంశం అని తెలిపారు.. ఇదే స్ఫూర్తి 2024బి25 అర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల్లో కొనసాగించాలని కోరారు. సమష్టి కృషి ద్వారా రోలింగ్ షీల్డ్ సాధనలో కష్టించి పని చేసిన ప్రతి ఒక్కరికీ మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున అభినందనలు తెలిపారు

# అశ్వారావుపేట నియోజకవర్గంలో అమాత్యుల విస్తృత పర్యటన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 26,** రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి దమ్మపేట మండలం నాచారం, గున్నేపల్లి గ్రామ పంచాయతీలకు 40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాలను ప్రారంభించారు.

దమ్మపేట ఎంపీడీవో కార్యాలయంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మోడల్ హౌస్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు ఈ సంక్రాంతి నుంచి ప్రారంభించి పేద ప్రజలకు కానుకగా ఇస్తామన్నారు అందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించామని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభ్యర్థన మేరకు ఈ గిరిజన నియోజకవర్గానికి అదనంగా మరికొన్ని ఇందిరమ్మ ఇండ్లు కేటాయించటానికి ఆలోచన చేస్తున్నామన్నారు అదనంగా ఇండ్లు కేటాయించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుని తప్పకుండా ఎమ్మెల్యే అభ్యర్థనకు అనుగుణంగా ఇండ్లు కేటాయించి ఏజెన్సీ ప్రాంతానికి లబ్ధి చేకూరుస్తామన్నారు . అలాగే ఈ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పేద ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో పార్టీలు వర్గాలు రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం చేస్తామన్నారు.

దమ్మపేట ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన మంత్రి పొంగులేటి

పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దమ్మపేట ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి ఆ రికార్డుల్లో పొందుపరిచిన అంశాలకు సంబంధించిన సమాచారం ఇంచార్జ్ ఎమ్మార్వో ని అడిగి తెలుసుకున్నారు ఆ రికార్డుల ఆధారంగా బాధితులకు ఫోన్ చేసి కార్యాలయంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అశ్వారావుపేట మండలం కేశప్పగూడెం, ములకలపల్లి మండలం కొత్తూరు గ్రామాలలో నిర్మించబోయే హై లెవెల్ వంతెనల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ శ్రేణులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బడుగు ,బలహీన వర్గాల అభివృద్దే సిపిఐ పార్టీ లక్ష్యం

● శతాబ్ద కాలంగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పోరాటం
● సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం మనోహరాచారి



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం, డిసెంబర్ 26,** సిపిఐ 100 సంవత్సరాల వేడుకల్లో భాగంగా ఏడూళ్ళ బయ్యారం అడ్డరోడ్డులోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం మనోహర చారి గురువారం నాడు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సిపిఐ పార్టీ వంద సంవత్సరాలుగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికై కృషి చేస్తుందని పేర్కొన్నారు. నాడు నేడు ఎప్పటికీ సిపిఐ పార్టీ ప్రజాపక్షపాతి అన్నారు. ప్రజా సంక్షేమమే సిపిఐ పార్టీ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# (తుమ్మల నరసయ్య సేవాసమితి) (ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం. ).



**సీకే వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 26.** అరూరు గ్రామపంచాయతీ పరిధిలోని వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా తేదీ 26ం12-2024 మత్స్యగిరి గుట్ట వద్ద నివాసం ఉంటున్న నివాసముంటున్న ఎండి రషీద్ తండ్రి జానీ మియా గుండెపోటుతో మరణించినందున వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ నాయకులు బండారు నరసింహ రెడ్డి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్యమాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్ సుంకి ఆనంద్ మీసాల మచ్చగిరి పిట్టల శివ రవ్వ నవీన్ యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ కుమార్ , తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది

# కొత్తగూడెం ఏరియాలోని పెనగడప గ్రామంలో పండ్ల మొక్కల పంపిణీ"



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,**ఎన్.బలరాం, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆదేశానుసారం పెనగడప గ్రామంలో ఇంటింటికి పండ్ల మొక్క ను పంపిణీ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామాలను అభివృద్ధి పరచడంలో ఎప్పుడు ముందుంటుందని అలాగే పర్యావరణాన్ని పరిరక్షించడం కూడా ముఖ్య బాధ్యతగా భావించి వివిధ రకాల మొక్కలను, ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు.

ఎన్.బలరాం , చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పర్యటనలో భాగంగా వారు చెప్పినట్లు ప్రతి ఇంటికి కనీసం మూడు చెట్లు నాటాలని తెలియజేశారు. ఆ ఆదేశానుసారం ఈ పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లుగా జిఎం అన్నారు. అలాగే పంపిణీ చేసిన పండ్ల మొక్కను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా నాటి, వాటిని పరిరక్షించాలని, పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేశారు.అలాగే అతి త్వరలో లైబ్రరీ సదుపాయాని కూడా గ్రామంలో ఏర్పాటు చేయుటకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఫారెస్ట్రీ మేనేజర్ డేవిడ్ అభిలాష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం.రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వర రావు, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట.సత్య నారాయణ, మేనేజర్ జికెఓసి ఎం.రామచంద్ర మురళి, జీకేఓసి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ వి.మధుకర్, సీనియర్ పిఓ ఎం. మురళి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా పెడగడప మాజీ సర్పంచ్ కళావతి, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు బయల్దేరిన క్రీడాకారులు

అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 26,**రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో సత్తా చాటి జిల్లా పేరు ప్రఖ్యాతులు పెంచాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. జిల్లా స్థాయి సీఎం కప్ పోటిల్లో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయిలో పోటీ చేసేందుకు హైదరాబాద్ వెళ్తున్న క్రీడాకారులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,డివైఎస్ఓ పరంధామరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి, వై వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన నాగా సీతారాములు జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడా కారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై రేపటి నుండి 29 వర కు హైదరాబాద్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు వీరు ప్రాతినిధ్యం వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వెల్లడించారు. క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాతినిధ్యం ఇస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కూడ క్రీడాకారులకు అండగ ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాకారుల తల్లితండ్రులు, వివిధ క్రీడల కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలి

● యాజమాన్యం పై కఠినంగా చర్యలు తీసుకోవాలని జిమ్మిడి ప్రకాష్,దుర్గం ప్రేమ్ కుమార్ డిమాండ్.



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం, డిసెంబర్ 26,** భద్రాది కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను,వారి తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రాది కొత్తగూడెం జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మరియు అన్ని మండలాల్లోని పాఠశాలల యజమానుల పైన చర్యలు తీసుకోవాలని ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు నేతకని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలల యజమానులు ఫీజులు కట్టమని విద్యార్థులను నిల్చోపెట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఫీజులు కట్టని విద్యార్థుల ను అసభ్యంగా మాట్లాడడం జరుగుతుంది ,కావున ఇట్టి విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని యెడల అన్ని పాఠశాలల ముందు తమ సంగం అధ్వార్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుర్గం సురేందర్, యూత్ ప్రెసిడెంట్ గోగు సాయి దినేష్ ప్రవీణ్ ప్రసాద్ అర్జున్ వినయ్ సంగీత్ వంశీ సాంబశివరావు పార్ధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ శత జయంతి వేడుకలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆత్మకూర్ (యం) మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆఫీస్ వద్ద పట్టణ కార్యదర్శి పంజాల వెంకటేష్ జండా ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ పార్టీ సీనియర్ నాయకులకు ఆత్మకూరు సిపిఐ పార్టీ పట్టణ శాఖ తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ 1925 నుండి ఎన్నో సమరశీల పోరాటాలు నిర్వహించి, అనేక హక్కులను సాధిస్తూ ప్రజా పోరాటాల పార్టీగా నేటికి 99 వసంతాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ పార్టీ నాటి దేశ స్వతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వరకు కీలక పాత్ర పోషించి భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఒక్కటే అని అన్నారు. సిపిఐ పార్టీ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల రాస్తా రోకోలు, ధర్నాలు, నిర్వహిస్తూ అనునిత్యం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలు సందర్భంగా నల్గొండ జిల్లా ఎన్జీ కళాశాలలో డిసెంబర్ 30న నిర్వహించే బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, బొబ్బల లాల్ రెడ్డి, కసరబోయిన సత్తయ్య, యాస బుచ్చిరెడ్డి,సుల్తాన్ పురుషోత్తం పంజాల పెంటయ్య, పంజాల ఐలయ్య,మజ్జిగ నరసయ్య, మజ్జిగ ఐలయ్య, సుల్తాన్ శీను, సుల్తాన్ కృష్ణమూర్తి, వనం నారాయణ, చామల సోమయ్య, మల్లం శీను, యాస నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడు పెంటయ్య 20 యేళ్ల కలను నెరవేర్చిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సీకే న్యూస్ డిసెంబర్ 26..**
మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం కల్పించిన వృద్ధుడు భిక్షాటన చేస్తున్న పెంటయ్యకు గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సమక్షంలో వారి ఆదేశాల మేరకు యాదగిరిగుట్టలో తలనీలాలు సమర్పించి పునర్జన్మ కల్పించడం జరిగింది.అనంతరం శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి వారి దివ్యదర్శనం ఆ పెంటయ్య కు కల్పించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్తే చాలా ఏళ్లుగా హైదరాబాద్ లో భిక్షాటన చేస్తూ అలా వెంట్రుకలు పెంచుకొని అందవికారంగా ఉన్న పెంటయ్య అనే వ్యక్తి హైదరాబాద్ లో తిరుగుతుండగా మాతృ దేవోభవ అనాధ ఆశ్రమం గిరి హక్కునా చేర్చుకున్నారు.ఈ సందర్భంగా పెంటయ్య కోరిక తీర్చలని ఓ వీడియో చేయగా దాని చూసి చెల్లించి పోయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య. గురువారం ఉదయం అతనికి దర్శన భాగ్యం కల్పించి ఆయన కోరికను తీర్చారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

ఈ సందర్భంగా మాతృదేవో భవ అనాధ ఆశ్రరం గిరి మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించిన బీర్ల అయిలయ్య గారికి, మరియు ఆలయ అధికారులకు మాతృదేవోభవ అనాధ ఆశ్రమం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్వర్ణముఖి నదిని కాపాడండి : సిపిఎం

- ఆక్రమించుకున్న భూకబ్జాదారులపై చర్య తీసుకోండి



**తిరుపతి తిరుచానూరు డిసెంబర్ 26 సికె న్యూస్ ప్రతినిధి,**స్వర్ణముఖి నది పరివాహ ప్రాంతాన్ని కాపాడాలని ప్రభుత్వ భూములు ను ఆక్రమించిన భూకబ్జాదారులను అరెస్టు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు తిరుపతి రూరల్ కమిటీ ఆధ్వర్యంలో తిరుచానూరు రెవెన్యూ సదస్సులో రూరల్ డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ జయ చంద్ర, డాక్టర్ పి సాయి లక్ష్మి ,రూరల్ కార్యదర్శి కే సుమన్ బృందం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణముఖి నది పరిహారక ప్రాంతం ఆక్రమణకు గురైంది అక్కడ అనేకమంది దొంగ పట్టాలు సృష్టించుకుని ఇల్లు నిర్మించుకున్నారు. అదేవిధంగా అక్కడ లేఅవుట్లు వేసి దొంగ సర్వే నెంబర్లతో కాలవన ఆక్రమించుకొని అమ్మడం జరిగింది అని ఆరోపించారు. కాల్వపరంపోగులో ఇతర ప్రభుత్వ భూములు అన్ని ఆక్రమణ గురయినాయి అని అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అన్నారు. ప్రభుత్వం అనాధీన లో వున్న భూమి కాల్వపరంపోగు డీకేటి ఇట్లా అనేక రకాల భూములు అన్నిటిని కబ్జాదారులు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేసుకొని లక్షల రూపాయలు డబ్బులు సంపాదించుకుంటున్నారు అన్నారు. మరోవైపు ప్రభుత్వ భూమిని కాపాడాలని గతంలో అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు అన్నారు. కాబట్టి తక్షణమే రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాన్ని కాపాడాలని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయబడతామని అన్నారు.

## గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్



**యాదగిరిగుట్ట సికే న్యూస్ డిసెంబర్ 26..**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో గిరిప్రదక్షిణ అంగరంగ వైభోపేతంగా కోలాహలంగా భక్తులు లక్ష్మీ నరసింహుడి నామస్మరణలతో గిరిప్రదక్షిణ కొనసాగింది. గురువారం ఉదయం గిరిప్రదక్షిణ లో. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.సామూహిక గిరిప్రదక్షిణ చేశారు.
ఈ సందర్భంగా నూతనంగా నిర్మాణం చేసిన యధారుషి,ప్రహ్లాద మండలపాలను ప్రారంభించారు. అనంతరం భక్తుల తో కలసి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు, ఆలయ అధికారులు స్వామి లడ్డుప్రసాదం అందజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన: ప్రణాళిక సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి



**శ్రీరంగాపురం మండలం డిసెంబర్ 26(సి కే న్యూస్ )**శ్రీరంగాపూర్ మండల్ షేర్ పల్లి గ్రామంలో వాసి తెల్లవారుజామున మూడు గంటలకు సమయంలో కాంగ్రెస్ కార్యకర్త మృతి ,అట్టి విషయాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి తెలియజేయగానే ఈరోజు షేర్ పల్లి గ్రామానికి వచ్చి మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్, మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి ,కంబలాపూర్ మాజీ ఎంపీటీసీ ఎల్ల స్వామి, శేరుపల్లి మాజీ ఎంపీటీసీ కురుమన్న, చీర్ల నాగరాజు ఈశ్వరయ్య, పోచమోని రాముడు, చీర్ల వెంకటేశ్ సాగర్ ,కంబలాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వామి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# డైట్‌కు మహర్ధశ

- మంత్రి తుమ్మల గారి కృషితో విద్యార్థులకు ఉపయోగం
- 8.62కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నేడు మంత్రి తుమ్మల శంకుస్థాపన

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని డైట్ కళాశాలకు మహర్ధశ లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయి. రాష్ట్రంలోని రెండు కళాశాలలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హోదా లభించగా... అందులో ఖమ్మం నగరంలోని డైట్ కళాశాల ఒకటి. ఈ నేపథ్యంలో నిధులు తీసుకొచ్చి వాటిని అభివృద్ధి చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కంకణం కట్టుకున్నారనే చెప్పుకోవచ్చు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) ఖమ్మంలో 1990-91 సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది. దీని ప్రధాన ఉద్దేశం జిల్లా స్థాయిలో విద్యా శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించటం కోసం నెలకొల్పారు. అప్పుడు టిటిసి కోర్సు ఒక సంవత్సరం గా ఉండేది 150 సీట్లు ఉండేవి. ఈ సంస్థ అప్పటి నుండి ఉపాధ్యాయ శిక్షణకు ప్రాముఖ్యత ఇచ్చి, నాణ్యమైన విద్యావ్యవస్థను స్థాపించేందుకు దోహదపడింది.

1991లో, టేకులపల్లి గ్రామంలో కొత్త భవనాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ భవనాలు, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు, ఉపాధ్యాయులకు నైపుణ్యాభివృఆద్ధి, విద్యా శిక్షణ, పరిశోధనలు మరియు ఆవిష్కరణలు అందించేందుకు ఉపయోగపడుతున్నాయి. 1990లో డైట్ గా నామకరణం జరిగింది. 2000 సంవత్సరంలో డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్సు అంటే డి. ఈ. డి కోర్సు మొదలైంది. ఇది రెండు సంవత్సరాల కోర్సు దీనిలో సీట్లు 100 అంటే మొదటి సంవత్సరం 100 రెండో సంవత్సరంలో 100 మంది విద్యార్థి ఉపాధ్యాయులతో 200 మంది విద్యార్థి ఉపాధ్యాయులు ఈ కళాశాల యందు విద్యార్థి ఉపాధ్యాయులుగా శిక్షణ పొందుతూ ఉన్నారు. తరువాత జరిగిన మార్పులలో 2014%-%15 విద్యా సంవత్సరంలో డీఎడ్ కోర్సు డి ఈ ఎల్ ఎడ్ కోర్సుగా మారింది అంటే డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుగా రూపొందింది. ఈ కోర్సు నందు కూడా మొదటి సంవత్సరం 100 సీట్లు రెండవ సంవత్సరం 100 సీట్లు ఉన్నాయి. వీటిలో 50 సీట్లు తెలుగు మీడియం 50 సీట్లు ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కొరకు కేటాయించారు. ఈ కోర్సు అదే విధముగా కొనసాగుతూ ఉన్నది.

ఈ భవనాలు విద్యా శిక్షణలో వృత్తి పూర్వ, వృత్యంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే ఒక ముఖ్య కేంద్రంగా మారాయి.

**కొత్త కోర్సులతో కొంత ఉప్యాధి**

ప్రస్తుతం డైట్‌లో డిఈడీ కోర్సు మాత్రమే నిర్వహిస్తుండగా... ఇక నుంచి సీఈఓతో డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సు కూడా రానున్నది. దీని ఆధారంగా అంగన్‌వాడి పిల్లలకు, ఎల్‌కెజీ పిల్లలకు బోధించేందుకు అవసరమైన టీచర్లు సన్నద్ధమవుతుంటారు. వీటితో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు కూడా ఉపాధ్యాయులకు శిక్షణనివ్వనున్నారు.

**కల్పించనున్న సౌకర్యాలివే...**

డైట్ కళాశాల సీఈఓగా అభివృద్ధి చెందటంతో అదనపు తరగతి గదులు, లైబ్రరీ రూమ్%-%1, కంప్యూటర్ రూమ్-1, సెమినార్ హాల్, ల్యాబ్‌లు -2, స్పెషల్ ఎడ్యుకేషన్‌యూనిట్ -1, రీసెర్చ్ అండ్ ఎన్విషన్ సెంటర్%-%1, ప్రహారీగోడ, ప్రస్తుతం ఉన్న డైట్ కళాశాలకు మరమ్మత్తులు చేపట్టనున్నారు. అదే విధంగా మరుగుదొడ్ల నిర్మాణం, ఉన్న వాటికి మరమ్మత్తులు చేపట్టనున్నారు. మంచినీరు సౌకర్యం, పార్కింగ్ సౌకర్యం, క్యాంటీన్ తదితర సౌకర్యాలు కల్పించనున్నారు.

**నేడు మంత్రి తుమ్మల కృషి**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డైట్ కళాశాలకు నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ క్రమంలోనే 8.62కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా... వివిధ రకాల పనులు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సిద్ధం చేయగా.. నేడు ఆ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారు.




# శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు



**కల్లూరు, డిసెంబర్ 26, సికె న్యూస్ ప్రతినిధి,**
పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఏకాదశి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు .ఆలయంలో హెూమాలు నిర్వహించారు స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగాఅలంకరించారు .అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం

- డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు
- ఏర్పాట్లు పూర్తి చేస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 26**
తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో.. మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో.. పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది. మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకుని డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకోబోతున్నాం.

ఖమ్మం జిల్లా నుండి 24 క్రీడాంశాల్లో 422 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొంది, పాల్గొననున్నారు.

ఇందులో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మంది కి పైగా క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి.వివక్షతకు తావు లేకుండా పారా క్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కప్ పోటీలో మరో ప్రత్యేకత.ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నారు.

# పిఎసిఎస్ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఐలయ్య

**యాదగిరిగుట్ట డిసెంబర్ 26 సి కె న్యూస్ :** పి ఎ సి ఎస్ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపురం అంజనాపురి కాలనీలో రూ.70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని, గోదామును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.

యాదగిరిగుట్ట మండల పిఎసిఎస్ ఛైర్మన్ ఇమ్మడి రాంరెడ్డిగారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎంపీ చామలకు ఘనంగా స్వాగతం పలికి శాలువా తో సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో 120 చెరువులను నింపినామని అన్నారు, ప్రజా ప్రభుత్వంలో రైతులకు 54 వేల కోట్ల లబ్ది జరిగిందని, సంక్రాంతి నుండి రైతు భరోసా వస్తుందన్నారు, సన్న వడ్లకు బోనస్ రైతులకు ఎకరానికి 12 లబ్ది చేకూరిందని,వ్యవసాయ యాత్రికరణ పథకం పునరుద్ధరణ



చేయడం జరిగింది అన్నారు. 15 రోజుల్లో 21 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ,వానకాలం సీజన్లో 8.84 లక్షల మంది రైతులు నుంచి 10.903 కోట్ల ధాన్యం కొనుగోలు చేసామన్నారు.సన్న వడ్లు 18, 78 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 939 కోట్ల బోనస్ అందిందని అన్నారు.

# పాపకొల్లు గ్రామంలో వంగవీటి మోహన్ రంగా 36వ వర్ధంతి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)డిసెంబర్ 26,**జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో మున్నూరు కాపు ముద్దుబిడ్డ బెజవాడ బెబ్బులి స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన్ రంగా 36వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్నూరు కాపు సంఘ నాయకులు మాట్లాడుతూ

7 ఏళ్ల రాజకీయాలలో ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ పేదలకు ఇళ్ల పట్టాలు కోసం రంగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో కిరాయి మూకలు హత మార్చడం తద్వారా అయన మరణాంతర నుండి ఇప్పటికి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు, రంగా ఏ ఒక్క కులానికి చెందిన వారు కాదని అయన అన్ని కులాలకు ఆరాధ్యదైవమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ నాయకుడికి లేనంతగా సుమారు 2 లక్షల పై విగ్రహాలు ఉన్న ఏకైక దైవం ఒకే ఒక్క రంగా అని, మేము మిమ్మల్ని చూడకపోయినా చరిత్రకే చెమటలు పట్టించిన మీ చరిత్ర చెబుతుంది మీ గురించి, మీ ఆశయాలు ఎప్పటికి మా గుండెల్లో పదిలంగా ఉంటాయి అని తెలిపారు. కంటితో నిన్ను చూడలేక పోయిన, మా గుండెల్లో నింపిన ఆశయం మా కడ శ్వాస వరకు బ్రతికే ఉంటుంది మున్నూరు కాపు కుటుంబ సభ్యులు, సంఘ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జూలూరుపాడు మండల అధ్యక్షులు రామిశెట్టి రాంబాబు, గ్రామ పెద్దలు రోకటి సురేష్, సొసైటీ డైరెక్టర్ పాపిని వెంకయ్య, గుమ్మడి వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి ప్రకాష్, యాసం కృష్ణయ్య, చౌడం పెద్ద కృష్ణయ్య, అప్పికట్ల ప్రసాద్, రాయి విష్ణుమూర్తి, తోట రామకృష్ణ, రోకటి లక్ష్మీ నరసింహారావు (బాబు), రోకటి శ్రీను,అరిగేలా నరసింహారావు, దేవరపల్లి రమేష్ , పాలెపు నరసింహా రావు, ముల్లపాటి అప్పారావు, చౌడం శ్రీనివాసరావు, మున్నూరు కాపు వంగవీటి మోహనరంగా యూత్ పాపినేని మధు, యసం నాగరాజు, ఊడల దినేష్, చౌడం అశోక్, రామిశెట్టి వంశీ , ఉర్లమెట్ల నవీన్, పాలెపు వెంకటేశ్వర్లు, గడల మనోజ్, శెట్టి వెంకటేష్, రాయి నవీన్, చౌడం కృష్ణయ్య, పురేటి శ్రీను,ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు తాళ్లూరి వీరయ్య, చౌడం నరేందర్, ముళ్ళపాటి దుర్గయ్య, భూక్య రాంబాబు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పై టోకెన్ సమ్మె కు పిలుపు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 26,** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27, 28 తేదీల్లో జరిగే రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు) టేకులపల్లి మండల అధ్యక్ష లు మూడు బిచ్చు గ్రామపంచాయతీ కార్మికులను కోరారు. సమ్మె నోటీసు ను టేకులపల్లి కార్యదర్శి దీప్తి కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం16,500 చెల్లిస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం 9500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ వేతనాలు కూడా ప్రతి నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారు అన్నారు. దీనివల్ల కుటుంబ పోషణ భారమై కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మల్టీపర్పస్ విధానం పేరుతో అనుభవం లేని పనులు చేయించడం వలన అనేక మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు,



సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని,

ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద 5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేసారు

.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు) నాయకులు జినక ప్రసాద్ బానోతు నాను. నజీమ్ పాషా, నరసయ్య, సైదులు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిలబడి పోరాటం చేసింది భారత కమ్యునిస్టు పార్టీ

**చిలకలూరిపేట:డిసెంబర్ 26 సీ కే న్యూస్** ఆనాటి నుంచి నేటి వరకు పేదల పక్షాన నిలబడి పోరాటం చేసింది భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అని ఆ పార్టీ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు చెప్పారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99 వసంతాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సీపీఐ చిలకలూరిపేట ఏరియా సమితి ఆధ్వర్యంలో గురువారం సీపీఐ శత వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సీపీఐ కార్యాలయంలో కార్యాలయంలో సీపీఐ,మరియు అనుబంధ సంఘాలతో సమావేశం నిర్వహించి, వివిధ ఉద్యమాల్లో అమరులైన వీరులకు జోహార్లు అర్పించారు. సీపీఐ శతవార్షికోత్సవం సందర్భంగా కార్యాలయాన్ని సుందరంగా అలకరించారు. రంగులు వేసి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. మహెూన్నత కమ్యునిస్టు యోధుడు సీఆర్ మోహన్ స్మారక స్థూపాన్ని విద్యుత్ దీపాలలతో అలంకరించారు. సీపీఐ కార్యాలయం ఎదుట ఉన్న పార్టీ పతకాన్ని తాళ్లూరి బాబురావు ఆవిష్కరించారు.

అనంతరం పార్టీ కార్యాలయం నుండి ఎర్రజండాలను చేతపట్టి పట్టణంలోని పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో పార్టీ పతకాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తాళ్లూరి బాబురావు మాట్లాడుతూ ఈ దేశానికి స్వేచ్ఛా, సంపూర్ణ స్వతంత్రాలు కావాలని బ్రిటిష్ సామ్రాజ్య వాదులపై పోరాటం చేసి దేశ స్వతంత్ర కోసం పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరంలో అడుగుపెడుతున్నందుకు తమకు ఎంతో గర్వకారణంగా అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ దేశవ్యాప్తంగా శత వార్షికోత్సవానికి శ్రీకారం చుట్టిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యంతో వచ్చిన తర్వాత కూడా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి వివిధ ప్రాంతాల్లో అణగారిని వర్గాలకు అండగా ఉంటూ భూమి కోసం... భుక్తి కోసం.. పేద ప్రజల కోసం విముక్తి కోసం...అనేక ఉద్యమాలు చేసి, లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు.మనువాదులు ధ్వంసం చేయాలని చూస్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కుల మతాల పేరుతో దేశ ప్రజల మధ్య చిచ్చు రేపే మత విద్వేషాలకు వ్యతిరేకంగా సీపీఐ అనేక దశాబ్దాలుగా పోరాడుతోందని వెల్లడించారు. ఈ తరుణంలో రాబోయే కాలంలో దేశంలోని సహజ వనరులను కార్పొరేట్ శక్తులకి అమ్మేస్తున్న బీజేపీ విధానాల్ని నిరసిస్తూ దేశ సంపదని పరిరక్షించుకునేందుకు కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన భవిష్యత్ ఉద్యమానికి శ్రీకారం చుడుతుందన్నారు. కార్యక్రమంలో మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల సిపిఐ ఎడ్లపాడు మండల కార్యదర్శి దాసరి వరహాలు, ఏ ఐ వై ఎఫ్ పలనాడు జిల్లా కన్వీనర్ సిపిఐ సుభాని, నియోజకవర్గ సిపిఐ కౌన్సిల్ సభ్యులు చెరుకుపల్లి సుజన్, షేక్ నన్నే, నానా, చౌటుప్పల్ నాగేశ్వరరావు, ఏఐ ఎస్ఎఫ్ ఏం నాగేశ్వరరావు, బొంత నా సర్,చెంచయ్య, అంజయ్య, అక్కులయ్య, జయ రావు,చంద్ర కొండలరావు, తూబటి శుభాని, చిన్నబాబు, యడవల్లి రామారావు,తాళ్లూరి సింగరావు,ఖాదర్ బి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన దాతలు





**చంద్రగిరి,సీ కే న్యూస్** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దామలచెరువులో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని తస్లీమ్ కి అనారోగ్యం కారణాలవల్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ మరియు గ్రామ పెద్ద కె అహ్మద్ బాషా అందరూ కలిసి 10560/-రూపాయలు ఆరోగ్య ఖర్చుల నిమిత్తమై విరాళాన్ని ప్రకటించి మండల విద్యాశాఖ అధికారి బాబ్జి చేతులమీదుగా విద్యార్థిని తల్లిదండ్రులకు ఇప్పించడం జరిగినది. యమ్.ఈ.ఓ.మాట్లాడుతూ ఈ చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలు రావటం చాలా బాధగా ఉందని ,దీనికి విద్యా శాఖ తరపున మా వంతు సహాయంగా ఈ మొత్తాన్ని అందించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. దేవుడి దయ వల్ల అమ్మాయి ఆరోగ్యం బాగు పడాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ మోహన్ రెడ్డెప్ప యు.టి.యఫ్ నాయకులు పత్తిపాటి రమేష్ నాయుడు ఉపాధ్యాయులు చిన్న స్వామి, లక్ష్మీదేవి, ప్రమీలమ్మ, సయ్యద్ ఖాజా యూసుఫ్, సి ఆర్ పి శ్రీనివాసులు విద్యార్థిని తల్లిదండ్రులు ఎస్ మస్తాన్, ఎస్ నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన.

- పలు సమస్యలపై గళమెత్తిన కాంగ్రెస్.
- కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ కామెంట్స్.




**తిరుపతి డిసెంబర్ 26 సీ కే న్యూస్** :అన్య మతస్తులు.. అన్యమతస్తులు.. అన్య మతస్తులు.. అని మాట్లాడుతున్నారు కొంత మంది ప్రముఖ వ్యక్తులు. ఇది ఆలోచన లేని ప్రకటనలు. అమెరికాలో లక్షల మంది హిందువులు ఉద్యోగాలు చేస్తున్నారు క్రైస్తవ దేశంలో.

ఇక్కడ అన్యమతం... అన్యమతమంటే, అక్కడ అమెరికాలో ట్రంప్ వచ్చాడు తరుముకుంటాడు జాగ్రత్త.

అన్యమతం గురించి నోరు తెరిచారో ఎవరో ఒకరు ట్రంప్ కి జాబు రాస్తారు. లక్షల మంది హిందువులను ట్రంప్ తరుముకుంటాడు. ఇప్పటికే కెనడాలో జరుగుతావుంది.

అమెరికా, కెనడాలో లక్షల మంది హిందువుల ఉద్యోగాలు పోతాయ్. చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేస్తున్నాను. టీటీడీలో పనిచేసే ప్రధానార్చకులు, అర్చకులు, శాశ్వత ఉద్యోగస్తులు, జర్నలిస్టులకు అలిపిరి నుంచి పేరూరు వరకు ఉన్న టీటీడీ భూముల్లో ఒక్కొక్కరికి 5 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి.

ఎమ్మెల్యేలు, యంపీలకు వారానికి నాలుగు రోజులు సిఫార్సు లేఖలు ఆమోదిస్తున్నారు. అలాగే టిటిడిలో పని చేసే అర్చకులు, శాశ్వత ఉద్యోగస్తులు, జర్నలిస్టులకు సంవత్సరానికి 4 సిఫార్సు లేఖలు ఆమోదించాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగస్తులు, జర్నలిస్టుల సిఫార్సు లేఖలు ఆమోదించి, దర్శనం కల్పించాము. టిడిపి ప్రభుత్వం వచ్చాక ఎందుకు ఆపేశారు? జనవరి ఫస్ట్, వైకుంఠ ఏకాదశి రోజున తిరుపతి స్థానికులకు 5000 మందికి ప్రత్యేక ప్రవేశ దర్శనం ఇవ్వాలి.

సిమ్స్ లో నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించాలి. సిమ్స్ కు అంతర్జాతీయ హోదా కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది. కొత్తగా టీటీడీ బోర్డులో జాతీయ హోదా కల్పించాలని తీర్మానించడం విడ్డూరం. టీటీడీలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అమలు చేయాలి. ప్రమోషన్లు కల్పించాలి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, ముని శోభ, రావణ్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ పులిచెర్ల మండల అధ్యక్షురాలిగా మోబీనా



**కల్లూరు, డిసెంబర్ 26,సీ కే న్యూస్** పుంగనూరు నియోజక వర్గం పులిచెర్ల మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలిమోబినాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ మండలములో బిజెపి బలోపేతానికి అందరు సమన్వయంతో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా జెట్టి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ రెహమాన్, బిజెఎం మాదాస్ లోకేష్, బిజెపి నాయకులు మునిరత్నం, పార్థసారథి, యర్రయ్య, సుబ్రహ్మణ్యం, కిరణ్, వాసు కార్యకర్తలు పాల్గొన్నారు.